మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రాన్ని అందజేస్తున్న జేఏసీ నేతలు

జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రాపాలికి వినతి పత్రాన్ని అందిస్తున్న జేఏసీ నేతలు

# డంపింగ్ యార్డు నిర్వహణ లోపాలను పరిశీలించండి

- ప్రజలకు సదుపాయాలు కల్పించండి..
- జేఏసీ నేతల వినతి

**కీసర, అక్టోబర్ 8(ప్రభన్యూస్) :** జవహర్ నగర్‌లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు వల్ల ప్రజలు అనేక అనర్థాలు, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని డంపింగ్ యార్డు జేఏసీ నేతలు మంగళవారం సచివాలయంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహని, జిహెచ్ఎంసి కమిషనర్ అమరపాలిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ డంపింగ్ యార్డు నిర్వహణ లోపాలను వివరిస్తూ, ఎన్‌జీటీ ఆదేశం మేరకు సదుపాయాలను కల్పించడంలో విఫలం అయ్యిందని, రామ్‌కి, జిహెచ్ఎంసి ఒప్పందం ప్రకారం డంపింగ్ యార్డు చుట్టు పరిసరాలలో నివసిస్తున్న ప్రజలకు ఉచిత వైద్యం, ఉచిత మంచినీటి సదుపాయాలను కల్పించడం లేదని వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందనీ తెలిపారు. మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించి మంత్రివర్గంలో సీఎంతో చర్చించి తదుపరి చర్యలు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జిహెచ్ఎంసి కమిషనర్ అమరపాలి మాట్లాడుతూ ఉచిత నీటి సదుపాయం మరియు ఉచిత వైద్యం సదుపాయాలను జవహర్ నగర్ బాధితులకు ఇప్పించవలసిందిగా కోరగా త్వరలో డంపింగ్ యార్డ్ పరిశీలనకు వస్తానని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జేఏసి కన్వీనర్ డాక్టర్ శంకర్ నారాయణ, కో కన్వీనర్లు ఏనుగు సంజీవరెడ్డి, మారం నమ్మిరెడ్డి, గవిని స్వర్ణ శ్రీనివాస్ మొదలగువారు పాల్గొన్నారు.

# పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

- స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి
- సీపీఎం పార్టీ నాయకులు

జెండా ఎగురవేస్తున్న సీపీఎం నాయకులు

**ధారూర్, అక్టోబర్ 8(ప్రభన్యూస్):** గిరిజన గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని, ఇంటర్ ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జిలను పూర్తిగా చెడిపోయిన రోడ్లు అనంతగిరి నుండి ధరూర్ దారుర్ నుండి రాజాపూర్. రోడ్లు వెంటనే బాగు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.వెంకట రాములు, జగదీష్‌లు అన్నారు. సీఎం స్పీకర్ జిల్లాలో రోడ్లు అధ్వానం నేడు దారూర్ మండల సిపిఎం నాలుగవ మహాసభ కుక్కిందా రోడ్డులోని ఎస్ ఆర్ గార్డెన్‌లో ఎరోల్ల సుభాష్ అధ్యక్షతన మండల మహాసభలో 4వ మండల మాసభకు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట రాములు జగదీష్‌లు హాజరై మాట్లాడుతూ... దేశంలో హిందుత్వ, మతోన్మాద శక్తులు పేదలకు కార్మికులకు బడుగు బలహీ న వర్గాలకు దేశానికి ప్రమాదకరంగా మారారన్నారు. రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తా ఉన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక ఒకే మతం పేరుతో లౌకిక ప్రజాస్వామ్యని కూనీ చేస్తున్నారని తెలిపారు. దేశంలో అందరూ ఒకే రకమైన బట్టలు వేసుకోవా లని పాలన ఒకే రకమైన తిండి తినాలనే చట్టం కూడా రావ చ్చు అని భయం వెంటాడుతుందన్నారు. వాటిని వెనక్కు తిప్పి కొట్టేందుకు పనిచేయాలి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీల పై పని చెయ్యాలని, సాగులో ఉన్న పేదలకు ప్రభుత్వ ఫారెస్ట్ భూములలో పట్టాలు ఇవ్వాలని, రైతు రుణ మాఫీ కొందరికి మాత్రమే కాదు అందరికీ చెయ్యాలని కోరారు. అందరికీ రెసెన్ కార్డులు పించన్లు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, పెండింగ్ లొన్న ఇండ్లు పేదలకు పంచాలనీ, హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చడం కరెక్ట్ కాదన్నారు. పేదలకు ప్రత్యామ్నాయంగా ఇండ్లు కట్టించాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. కోటపల్లి వాగు కాగ్నా నదిపై ప్రాజెక్టు నిర్మించాలని, పెండింగ్ బ్రిడీలు వెంటనే నిర్మించాలన్నారు. మండల పరిధిలో అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఒక ఎకరాకు 50వేలు చొప్పున పరిహారం ఇవ్వాలన్నారు. గ్రామాల్లో పెండింగ్ సీసీ రోడ్లు వెయ్యాలి విదీ లైట్స్ ఏర్పాట్లు చెయ్యాలని కోరారు. కమ్యూనిటీ హాలు కట్టించాలని, గ్రామాల్లో స్మశాన వాటికల చుట్టూ కాంపౌండ్ వాల్ లు కరెంట్ త్రాగునీరు ఏర్పాటు చెయ్యాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని, మండలం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల గిరిజన గురుకుల పాఠశాల ఏర్పాట్లు చేయాలని, జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ... విద్యార్థులకు ఆట వస్తువులు ఏర్పాట్లు చెయ్యాలన్నారు. ఆర్టీసీ బస్సులు వికారాబాద్ నుండి ధరూర్ వరకు రెగ్యులర్ నాలుగు బస్సులు నడపాలని, ఉపాధి హామీ కుళాకు రోజు కూలీ 600 పెంచాలని తెలిపారు. మండలంలో కొత్త పరిశ్రమలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని అన్నారు. ఈ మండల మహాసభలో అనేక తీర్మానాలు చేశారు. సీపీఎం మండలంలో గ్రామాల్లో విస్తరించేందుకు నాయకులు కార్యకర్తలు పట్టుదలతో పనిచేయాలి అని అన్నారు. ప్రజల కార్మికుల, రైతుల సామాజిక సమస్యలపై దృష్టి పెట్టి పనిచేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బుస చంద్రయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం ధరూర్ మండల పార్టీ కమిటీ కార్యదర్శిగా మదూలపల్లి సుదర్శన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ సభ్యులు కంది ఉలెండర్, జోగు లాలయ్య, బొర్రా యాదయ్య, బుడగ జంగా నర్సింలు, హేచ్.లక్ష్మయ్య లనుఎన్నుకున్నారు. గ్రామాల నాయకులు జంగయ్య శ్రీనివాస్ నర్సింలు లక్ష్మయ్య యాదయ్య, ప్రవీణ్, ప్రశాంత్, నవీన్ కుమార్, హరికృష్ణ, అశోక్, అనిల్, బిచ్చయ్య, అనంతయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు

- చేవెళ్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశం

వాహనదారులతో మాట్లాడుతున్న చేవెళ్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

**చేవెళ్ల, అక్టోబర్ 8 (ప్రభన్యూస్) :** ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని చేవెళ్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశం అన్నారు. ట్రాఫిక్ సిబ్బందితో కలిసి మంగళవారం నేషనల్ హైవే రోడ్డుపై వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దసరా పండుగ వెళ్లలో ఊర్లలకు వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు, ప్యాసింజర్లు తమ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని, డ్రైవర్ కచ్చితంగా వాహన ఇన్సూరెన్స్, యూనిఫామ్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. వాహనదారులు అతివేగంగా, సెల్ ఫోన్లు మాట్లాడుతూ వాహనాలను నడపరదన్నారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంగించిన వారికి జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. హెచ్చరించడం జరిగింది, వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షితంగా గమ్యాలకు చేరుకోవాలని సూచించారు.

# పీఆర్టీయూ రాష్ట్ర కౌన్సిల్‌లో ఉపాధ్యాయులకు చోటు

- స్థానం దక్కించుకున్న పెద్దేముల్ టీచర్లు

రాష్ట్ర కార్యవర్గంలో పదవులు పొందిన ఉపాధ్యాయులు

**పెద్దేముల్, అక్టోబర్ 8 (ప్రభన్యూస్):** పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కౌన్సిల్‌లో పెద్దేముల్ మండలానికి చెందిన 5 మంది ఉపాధ్యాయులు చోటు దక్కించుకున్నారు. మంగళవారం హైదరాబాద్ లోని శామీర్ పేట్‌లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పెద్దేముల్ మండలంకు చెందిన ద్యావరి నరేందర్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా గోపాల్, కార్యదర్శులుగా హేరూర్ ఆనంద్ కుమార్, గోబ్రా నాయక్, మహిళ కార్యదర్శిగా విజయలక్ష్మీలు చోటు పొందారు. పీఆర్డీయూ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా రవికాంత్ రెడ్డి, శంకర్, జిల్లా కార్యదర్శులుగా అశోక్, ప్రవీణ్, శ్రీనివాస్, రమేష్, జిల్లా మహిళ కార్యదర్శురాలుగా సాదియా అహమ్మదీలు ఎన్నికయ్యారు. దీంతో పీఆర్టీయూ పెద్దేముల్ మండల శాఖ అధ్యక్షులు నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డిలు వారికి అభినందనలు తెలిపారు.

మహా చండీ హోమం చేస్తున్న కౌన్సిలర్ శ్రీనివాస్ దంపతులు

# ఘనంగా మహాచండీ హోమం

**ఆదిబట్ల, అక్టోబర్ 8 (ప్రభ న్యూస్):** ఆదిబట్ల మున్సిపల్ పరిధిలోని కొంగర కలాన్ గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం ప్రత్యేక హోమం నిర్వహించారు. ఈ హోమంలో కౌన్సిలర్ శ్రీనివాస్ దంపతులు, శ్రీనివాస్ స్కూల్ ఛైర్మెన్ లక్కరాజు శ్రీనివాస్ రాధిక దంపతులు పాల్గొని వేద పండితుల చేత ప్రత్యేక పూజాలు నిర్వహించి మహాచండీ హోమం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీనివాస్ మాట్లడుతూ దుర్గాదేవి నవరాత్రులు కొంగర కలన్ గ్రామంలోని శివాలయం వీధి (కామునికం)లో వైభవంగా ప్రతి సంవత్సరం ప్రత్యేక పూజలతో కొలవడం జరుగుతుందని, అమ్మ వారి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని కోరుకున్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 23.10.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 103942511828 | పోలా ఎస్ వంశీ | తండ్రి పోలా | 11-5-91/ఎ క్రిష్ణానగర్ కాలనీ, రోడ్డు నెం.2 శ్రీ సాయి ఫంక్షన్‌హాల్ చింతలకుంట, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ -500 074 | 03/06/2024 | 109474.41 |
| జూబ్లీహిల్స్ | 103942511495 | శుక్కా మంగమ్మ | తండ్రి శర్వయ్య | ఇంటి నెం.3-58, ఇబ్రహీంపట్నం, ఎంపి పటేల్‌గూడ, రంగారెడ్డి, రంగారెడ్డి తెలంగాణ-501510 | 15/05/2024 | 594439.30 |
| జూబ్లీహిల్స్ | 103942511919 | శుక్కా మంగమ్మ | తండ్రి శర్వయ్య | ఇంటి నెం.3-58, ఇబ్రహీంపట్నం, ఎంపి పటేల్‌గూడ, రంగారెడ్డి, రంగారెడ్డి తెలంగాణ-501510 | 08/06/2024 | 1108184.00 |

**వేలం తేది : 23.10.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్